# కేసుల నమోదులో జాప్యం చేయవద్దు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ప్రజానావ, ఆదిలాబాద్ :** కేసుల నమోదులో జాప్యం చేయకుండా సక్రమంగా కేసుల నమోదు చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ను ఆయన గురువారం తనిఖీ చేశారు. బోథ్ ఠాణాలో మొక్క నాటి, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఘన్పూర్చెక్ పోస్ట్ను పరిశీలించి, వాహనాల రాకపోకలు గమనించారు. అదేవిధంగా మహారాష్ట్ర సరిహద్దు ఉన్నందున దొంగలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తతో ఉండాలని తెలిపారు. ఎస్పీ వెంట ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ వెంకటేశ్వర్లు, బోథ్, బజార్హత్నూర్ ఎస్సైలు ప్రవీణ్, అప్పారావు, పీఎస్ఐ రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక తరగతులు ముగింపు




**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో బోస్ ఫెలో భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తరగతులు గురువారం ముగిసినట్లు ట్యూటర్స్ కన్నాజీ స్నేహలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాగజ్ నగర్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులతో బోస్ ఫెలో భారత్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతి మండలంలోని వెనుకబడిన పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించారన్నారు. ఆరు నెలల నుండి వారానికి మూడు రోజులు ఏహెచ్ఎస్ బెజ్జూర్ లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. విద్యార్థులకు ఆటలు, పాటలు, డెవలప్మెంట్స్కిల్స్ నేర్పించడం జరిగిందన్నారు. తమ పిల్లల లర్నింగ్ రైటింగ్, స్పోర్ట్స్ ఇతర విభాగాల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చిన వారిని పాఠశాల టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, టీచర్లు, విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు యూనిక్ డిసెబిలిటీ ఐడీ కార్డును పొందాలి

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజానావ, మంచిర్యాల:** దివ్యాంగులు తప్పనిసరిగా యూనిక్ డిసెబిలిటీ ఐడీ కార్డును పొందాలని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూడీఐడీ పొందేందుకు అర్హులు పోర్టల్ www.swavlambanacard.gov.in మీ-సేవ కేంద్రాల ద్వారా వారి వివరాలు నమోదు చేసి, యూడీఐడీ కార్డు పొందాలన్నారు. గ్రామాల మండలాల ప్రజలకు అవగాహన కల్పించాలని వారు పేర్కొన్నారు. మార్చి 2025 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి పత్రము పొందేందుకు యూడీఐడీ పోర్టల్ ద్వారా మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన లబ్ధిదారులకు యూడీఐడీ కార్డు పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు అందజేయడం జరుగుతుందని ఆన్లైన్లో చేసుకోవచ్చు అని తెలిపారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్లు కలిగి ఉన్న దివ్యాంగులు రాష్ట్రంలో పింఛన్ ఇతర ప్రయోజనాలకు పొందే విధాలను వివరించారు. జిల్లాలో అర్హులైన దివ్యాంగుల వివరాలు నమోదు చేసుకుని యూనిక్ డిసెబిలిటీ ఐడీ కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, ఆర్ఎంఓ భీష్మ, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది మీ సేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.


# ఎస్జీవీ స్నాతకోత్సవం




**ప్రజానావ, ఉట్నూర్:** స్థానిక సరస్వతి జ్ఞాన విద్యాలయం ఇంగ్లిష్మీడియం ఉన్నత పాఠశాల ఉట్నూర్ లో గురువారం ఉదయం గ్రాడ్యుయేషన్ డే (స్నాతకోత్సవ వేడుకలు) ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ కలెక్టర్ శ్రీ యువరాజ్ మర్మాట్, విశ్రాంత ఈఈ రాథోడ్ భీంరావు హాజరై, విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థుల ఇష్టంతో చదివి అమ్మానాన్నల మాట విని ఉన్నత శిఖరాలకు ఎదగాలని యువరాజ్ మర్మాట్ తెలిపారు. గౌరవ అతిథిగా తాడూరి ప్రవీణ్ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ బీబీసీ హైస్కూల్ నిజామాబాద్ మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీ మీద విద్యార్థుల నైపుణ్యం సాధించాలని, అయితేనే భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాదాలు కడిగి పాదపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ అజ్మత్ పాషా, మహేష్ రెడ్డి, నజీముద్దీన్, కపిల్ రెడ్డి, రాథోడ్ అనిల్, స్వాత్మారం, వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, డైరెక్టర్లు, తల్లిదండ్రులు, పాఠశాల కరెస్పాండెంట్ గొర్రెల నాగన్న, ప్రిన్సిపాల్ రాజమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ భిక్షపతి మాదిగ



**ప్రజానావ, కోనరావుపేట:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఏలగందుల భిక్షపతి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ భిక్షపతి మాదిగ హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే అవకాశం ఉందని చెప్పినా, సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నారన్నారు. డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణలో మాదిగలు 32 లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది. 11% శాతం కానీ 9% నిర్ణయంచి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులానికి దొచిపెడుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు 1,గ్రూపు 2,గ్రూపు 3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలి లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెప్యాల రాజు మాదిగ, కొమ్ము రాజు మాదిగ,బోల్లె ప్రశాంత్ మాదిగ,బట్టు రవీందర్ మాదిగ, చిట్యాల దేవరాజు మాదిగ, పరి ప్రణయ్ కుమార్ మాదిగ, బొడ్డు సంపత్ మాదిగ, కొమ్ము తిరుపతి మాదిగ గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టిమల్ల, లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, అక్కినపల్లి రవి మాదిగ, లింగంపల్లి రాజయ్య మాదిగ, అక్కెనపల్లి సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎస్పీకి బోరంచు శుభాకాంక్షలు



**ప్రజానావ, ఆదిలాబాద్ :** కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ అఖిల్ మహాజన్ ను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు తడిసెన వెంకట్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమెల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, కొరటి ప్రభాకర్, అలీమ్ ఖాన్, సమ్ము ఉన్నారు.

**లోక భూమారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు**

విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమా రెడ్డి జన్మదినం వేడుకలు రుయ్యాడి గ్రామంలో నిర్వహించగా, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భూమారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్కే ఓసీపీ మేనేజర్కు ఘన వీడ్కోలు

**ప్రజానావ, మందమర్రి:** ఆర్కే ఓసీపీ కాలరీస్ మేనేజర్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సుధీర్ జక్కులవార్ను జీఎం దేవేందర్ అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో వీడ్కోలు సమావేశం నిర్వహించి, సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవుల రావడం ఉన్న స్థలం నుండి వేరే ఒక స్థలానికి బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు. ఈ సందర్భంగా సుధీర్ జక్కులవార్ చేసిన సేవలను కొనియాడారు.




# ఆశావర్కర్ కుటుంబానికి అండగా ఉండాలి



**ప్రజానావ, కోనరావుపేట** జగిత్యాల జిల్లాలో ఆశావర్కర్పై జరిగిన లైంగికదాడిని ఖండిస్తూ కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ఆశావర్కర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో శివరాత్రి రోజు డ్యూటీకి వెళ్లి వస్తున్న ఆశావర్కర్ పై ఓ దుర్మార్గుడు అత్యాచారం చేశారని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని అత్యాచారం చేసిన నిందితునిపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి కుటుంబానికి న్యాయం చేయాలని ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం మహిళలకు మహిళా, ఉద్యోగస్తులకు రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు జమున అన్ని గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

